సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
తెలుగు దినపత్రిక
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 319 పేజీలు: 6 ఆదివారం 6 -4-2025 వెల: 5/రూ -

## విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్, 89193 45606






సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 319 పేజీలు: 6 ఆదివారం 6 -4-2025 వెల: 5/రూ -

**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్, 89193 45606



# ఫేక్ ప్రచారంపై కోర్టుకెళ్దాం

**కంచ గచ్చిబౌలి భూముల కేసులపై ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**

**ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సైబర్ క్రైంను బలోపేతం చేయాలని స్పష్టీకరణ**

**అధునాతన హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్ సమకూర్చుకోవాలని సూచన**

**వర్సిటీ భూముల్ని లాక్కున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారంపై ఫైర్**

హైదరాబాద్: కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో సృష్టించిన కంచ గచ్చిబౌలి భూముల వివాదం తరహాలో ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైం విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఏఐతో తయారైన ఫేక్ కంటెంట్‌ను పసిగట్టేలా అధునాతన ఫోరెన్సిక్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను సమకూర్చుకోవాలని సూచించారు. సమాజాన్ని తప్పు దోవ పట్టించేలా ఉన్న ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున న్యాయస్థానాలకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టుల్లో ఉన్న కేసులపై సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయిలో సమీక్షించారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియాలో కృత్రిమంగా వివాదం సృష్టించడంపై ఈ భేటీలో ఆందోళన వ్యక్తమైంది.

2లో

## పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు



భద్రాచలం :ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెండు రోజుల భద్రాచలం పర్యటన రద్దైంది. రేపు సీతారాముల కళ్యాణం సందర్భంగా ఇవాళ, రేపు పవన్ కళ్యాణ్ భద్రాచలంలో ఉండాలనుకున్నారు. పర్యటనలో భాగంగా ఇవాళ హైదరాబాద్ మాదాపూర్ లోని తన నివాసం నుంచి బయల్దేరి సాయంత్రం

2లో

## డిసెంబర్‌లోగా 50 టీఎంసీల నిల్వ!





# పేదరికం పోవాలి.. తలసరి ఆదాయం పెరగాలి

**కొత్త ఆలోచనలతో అభివృద్ధి దిశగా అడుగులు**

- అమరావతితోపాటు పోలవరం నిర్మాణం పూర్తి చేస్తాం
- త్వరలోనే తల్లికి వందనం అందిస్తాం..
- జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పని చేస్తోంది
- 2047 నాటికి భారతదేశం అగ్రగామిగా ఎదుగుతుంది

**ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు**

ముప్పాళ్ల : రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేశామని, సెకండ్ జనరేషన్ సంస్కరణలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.ఒకప్పుడు జన్మభూమి కార్యక్రమం చేపడితే అందరూ సహకరించారు.. ఇప్పుడు పి4 అనే వినూత్న కార్యక్రమంతో ముందుకు వెళ్తున్నామని సీఎం తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని ముప్పాళ్లలో నేడు జరిగిన డాక్టర్ జగ్జీవన్ రాం జయంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని మాట్లాడారు.. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తోంది అన్నారు. ఇక, 30 ఏళ్ల క్రితమే మహిళల కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు

2లో



# లంకతో ఆరు రక్షణ ఒప్పందాలు

- దిస్సనాయకెతో మోదీ చర్చలు
- భారత వ్యతిరేక కార్యకలాపాలకు లంకను వాడుకోనీయం
- ప్రధానికి అధ్యక్షుని హామీ
- మత్స్యకారులను విడిచిపెట్టండి: మోదీ
- లంకకు అండగా ఉంటామని వెల్లడి

కొలంబో: పొరుగు దేశం శ్రీలంకతో భారత్ ఆరు భారీ రక్షణ ఒప్పందాలు కుదుర్చుకుంది. లంకలోని ట్రింకోమలీని ఇంధన హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు పవర్ గ్రిడ్ కనెక్టివిటీపై కూడా ఒప్పందాలు కుదిరాయి. శనివారం లంక అధ్యక్షుడు అనూర కుమార దిస్సనాయకెతో ప్రధాని నరేంద్ర మోదీ చర్చల అనంతరం ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. సంపూర్ సౌర విద్యుత్కేంద్రాన్ని నేతలిద్దరూ వర్చువల్‌గా ప్రారంభించారు. భద్రత విషయంలో ఇరుదేశాలు పరస్పరం ఆధారపడి ఉన్నాయని ఈ సందర్భంగా మోదీ అభిప్రాయపడ్డారు. "దిస్సనాయకె అధ్యక్షునిగా ఎన్నికయ్యాక

2లో



# ట్రంప్ సుంకాలు భారత్‌కే మేలు

**తెలంగాణలో పెట్టుబడులను ప్రోత్సహించండి**

**గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబు**

హైదరాబాద్: పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్

2లో

# పల్లె పండుగ రోడ్లకు ప్రారంభోత్సవాలు

**పిఠాపురంలో రెండోరోజు ఎమ్మెల్సీ నాగబాబు పర్యటన టీడీపీ నేతల 'జై వర్మ' నినాదాలు**



పిఠాపురం: పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో రూ. 3.70కోట్లతో నిర్మించిన 21 రహదారులను ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు శనివారం ప్రారంభించారు. పిఠాపురంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. రెండోరోజు నియోజకవర్గంలోని 8గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. కాగా, కుమారపురంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు 'జై టీడీపీ, జై వర్మ' అంటూ నాగబాబు ఎదుటే నినాదాలు చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు గొల్లప్రోలు మండలం చినజగ్గంపేటలో టీడీపీ కార్యకర్తలు నాగబాబు కాన్వాయ్ వెళుతుండగా 'జై వర్మ' నినాదాలు చేశారు. జనసేన నాయకుడు మొయిళ్ల నాగబాబు మోటరు సైకిల్ అద్దాలు పగులగొట్టారు. దీనిపై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా నాగబాబు రెండు రోజుల కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎసఎన్ వర్మ హాజరు కాలేదు.



# ఇక చర్చిల ఆస్తులపై గురి!

**ఆర్గనైజర్' కథనంపై రాహుల్ గాంధీ విమర్శలు**

న్యూఢిల్లీ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తదుపరి లక్ష్యం క్రైస్తవ సంస్థల ఆస్తులేనని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తాజాగా పార్లమెంట్ ఆమోదించిన వక్ఫ్ బిల్లులోని అనేక అంశాలు వివాదాస్పదంగా

# పేదరికం పోవాలి.. తలసరి ఆదాయం పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

చేశామని తెలిపారు. అప్పట్లో పరిస్థితుల దృష్ట్యా కుటుంబ నియంత్రణ పాటించమన్నామని, ఇప్పటి పరిస్థితుల నేపథ్యంలో దేశంలో జనాభా పెరగాల్సి అవసరం చాలా ఉందని అన్నారు. లేకపోతే, రాబోయే రోజుల్లో దేశంలో వృద్ధుల సంఖ్య పెరిగిపోతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పుడు ఇదే సమస్యగా ఉందన్నారు. వృద్ధుల సంఖ్య ఎక్కువగా ఉండే దేశాల్లో ఉత్పాదకత తగ్గిపోతుంటుందని వివరించారు. జనాభా వృద్ధి చెందడం అత్యంత ముఖ్యమైన అంశం అని స్పష్టం చేశారు. దేశంలో రెండో తరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

**త్వరలోనే తల్లికి వందనం అందిస్తాం..**

త్వరలోనే తల్లికి వందనం కార్యక్రమం ప్రారంభిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఈ పథకం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి డబ్బులు ఇస్తామన్నారు. అలాగే, రాజధాని అమరావతితో పాటు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. ఇక, ప్రజలకు ఇచ్చిన సూపర్-6



హామీలు అమలు చేసి తీరుతామన్నారు. దేశంలో ఇంత ఎక్కువ పెన్షన్ ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ ఒక్కటే.. మరో రాష్ట్రం లేదు అన్నారు. అలాగే, పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

**గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందన్నారు చంద్రబాబు. గత ప్రభుత్వం ఇష్టానుసారం వ్యవహరించి రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి పోయిందన్నారు.. నాయకుడు విధ్వంసం సృష్టిస్తే రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందని పేర్కొన్నారు. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుంటుందన్నారు. అప్పట్లో తాను ఐటీ రంగాన్ని ప్రోత్సహించానని అన్నారు. ఇప్పుడు తెలుగువారు ప్రపంచంలోని ప్రతీ దేశంలో సత్తా చాటుతున్నారు. మట్టిలో మాణిక్యాల్లాంటివారు మన పిల్లలు. బాగా చదివిస్తే ప్రపంచాన్ని ఏలుతారని పేర్కొన్నారు చంద్రబాబు. ఇప్పుడు ఏపీలో సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. సంపదను సృష్టించి అందరికీ పంచుతామని అంటూ అట్టడుగున ఉన్న 25 శాతం మంది పేదల కోసమే పీ4 తీసుకువచ్చాం. అని చంద్రబాబు వివరించారు.

# ఫేక్ ప్రచారంపై కోర్టుకెళ్దాం

(మొదటి పేజీ తరువాయి)

'ఏఐ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయడంతో కంచ గచ్చి'బౌలి భూముల వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారితీసింది. వాస్తవాలు వెల్లడించేలోగా అబద్ధాలు సోషల్ మీడియాలో దేశమంతా వైరల్ కావడం ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లు ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీసినట్లు నకిలీ ఫొటోలు, వీడియోలు తయారు చేశారు. ప్రముఖులు సైతం వాటిని నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయింది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లంతా ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టులను చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారు. ఈ భూములపై తొలుత నకిలీ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్



సుమిత్ ఝా కాసేపటికే పోస్టును తొలిగించి క్షమాపణ చెప్పారు. మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారు'అని అధికారులు సీఎంకు వివరించారు.

**ఏఐతో ప్రజాస్వామ్య వ్యవస్థలకు ముప్పు: పోలీసులు**

'కంచ గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాల్ విసిరింది. భారత్%-%పాక్, భారత్%-%చైనా సరిహద్దుల్లో వివాదాలు, ఘర్షణలకు దారితీసేలా ఇదే తీరిలో సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తులో యుద్ధాలు జరిగే ప్రమాదం ఉంటుంది. ఏఐతో తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్‌ను మించిన మహమ్మారి లాంటివి'అని పోలీసు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**అప్పుడు లేని వివాదం ఇప్పుడెందుకు?**

'కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లోని భూముల్లో గత 25 ఏళ్లలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీతోపాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు భవంతులు, అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ భవనాలు నిర్మించారు. వాటిని నిర్మించేటప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదు'అని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందన్న అంశం సమావేశంలో చర్చకు వచ్చింది.

# పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు

(మొదటి పేజీ తరువాయి)

గం.5 కి పవన్ భద్రాచలం చేరుకోవాల్సి ఉంది. రాత్రి భద్రాచలంలో బస చేసి, రేపు స్వామివారి కళ్యాణం సందర్భంగా ఉత్సవానికి హాజరై ఏపీ ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలను సీతారాములకి సమర్పించాలన్నది షెడ్యూల్ లోని ప్లాన్. ఇక రేపు సాయంత్రం 5 గంటలకు భద్రాచలం నుంచి తిరుగుపయనమై, రేపు రాత్రి 10 గంటలకు హైదరాబాద్ లోని నివాసానికి చేరుకోవాలని మొదట భావించారు. అయితే, ఈ పర్యటనను పవన్ రద్దు చేసుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందేమోనని భావించి పవన్ తన పర్యటనను రద్దు చేసుకున్నట్టు భావిస్తున్నారు. పర్యటన రద్దుకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగానికి వర్తమానం పంపించారు.

# డిసెంబర్‌లోగా 50 టీఎంసీల నిల్వ!

హైదరాబాద్: రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి వ్యవహార శైలి మరోసారి చర్చనీయాంశం అయింది. సీనియర్ ఐఏఎస్ అయిన ఆయనకు నిజాయితీపరుడిగా పేరున్నప్పటికీ.. విధులు, బాధ్యతల పట్ల ప్రభుత్వం ఆశించినంత వేగంగా స్పందించడం లేదనే అభిప్రాయాలున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులపై శనివారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్వహించిన సమీక్షకు ముఖ్య కార్యదర్శి గైర్హాజరయ్యారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాచలంలో పర్యటించనుండడంతో.. సీతారామ ఎత్తిపోతల పథకం/సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు సంబంధించి సవరణ అంచనాలకు పరిపాలనపరమైన అనుమతినిస్తూ జీవో జారీ చేయాలని సమీక్ష సందర్భంగా మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. అయితే ముఖ్య కార్యదర్శి ఫోన్ ఎత్తడంలేదని, అలాంటప్పుడు జీవో ఎలా జారీ చేయాలని అధికారులు విన్నవించుకున్నారు. దీంతో, "ఇంటికెళ్లి.. ఫైలుపై సంతకం చేయించుకొని రండి. వెంటనే పరిపాలన పరమైన అనుమతులు ఇస్తూ ఈ రోజే (శనివారం) జీవో జారీ చేయండి" అంటూ మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. వాస్తవానికి సీతమ్మసాగర్ ప్రాజెక్టు సవరణ అంచనాలను నిశితంగా పరిశీలించి.. హేతుబద్ధంగా ఉన్నాయో, లేదో ప్రతిపాదనలు పరిశీలించాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యద ర్శి రామకృష్ణారావుకు ఇటీవలే మంత్రివర్గం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు సవరణ అంచనాలకు రామకృష్ణారావు ఆమోదముద్ర కూడా వేశారు. కాగా, ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకావడంతోపాటు సన్నబియ్యం అందుకుంటున్న లబ్ధిదారుడి ఇంట్లో భోజనం కూడా చేయనున్నారు. ఈ నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టుపై సీఎం ప్రకటన ఉంటుందని గుర్తించిన మంత్రి ఉత్తమ్.. వెంటనే సవరణ అంచనాలకు పరిపాలనపరమైన అనుమతులు ఇస్తూ జీవో జారీ చేయాలని ఆదేశించారు. కానీ, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి బాధ్యతలు చూస్తున్న కీలక ఐఏఎస్ అధికారి.. మంత్రి నిర్వహించిన సమావేశానికి దూరంగా ఉండటమే కాకుండా మంత్రి ఓఎస్డీలు చేసే ఫోన్ కూడా ఎత్తకపోవడం చర్చనీయాంశంగా మారింది.

# ఆయుధం వీడి.. అభివృద్ధిలో భాగస్వాములు కండి

దంతెవాడ(ఛత్తీస్‌గఢ్): మావోయిస్ట్ పార్టీ శ్రేణులకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్నేహ హస్తం చాపారు. ఆయుధాలను వదిలేసి, జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని అమిత్ షా వారికి పిలుపునిచ్చారు. నక్సలైట్ చనిపోతే ఎవరూ హర్షించరన్న ఆయన.. 2026 మార్చి కల్లా వామపక్ష తీవ్రవాదాన్ని రూపుమాపాలని కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. బస్తర్ ప్రాంత గిరిజనుల అభివృద్ధిని అడ్డుకోగల సత్తా మావోయిస్టులకు నేడు లేదని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'బస్తర్ పాండుమ్'ఉత్సవం ముగింపు కార్యక్రమంలో శనివారం మంత్రి షా ప్రసంగించారు. 'బస్తర్‌లో తుపాకీ కాల్పులు, బాంబుల మోతలు వినిపించే రోజులు పోయాయి. ఇకనైనా ఆయుధాలను విడనాడి, ప్రధాన జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్ట్ సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నా. మీరూ ఈ దేశ పౌరులే. నక్సలైట్ చనిపోతే ఎవరూ సంతోషపడరు. మీ ఆయుధాలను అప్పగించండి. ఆయుధాలు చూపి బస్తర్ ప్రాంత గిరిజన సోదరసోదరీమణుల పురోభివృద్ధిని ఆపలేరు'అని ఆయన స్పష్టం చేశారు.

# ట్రంప్ సుంకాలు భారత్‌కే మేలు

దేశాల అధికార ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. శనివారం హైదరాబాద్‌లో గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం (జీఐబీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇండియా %-% లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల వాణిజ్య సదస్సు' రెండో ఎడిషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలు విధించటం ఒక రకంగా భారత్‌కు మేలు చేస్తుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబ డులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ పరిణామాన్ని మనకు అనుకూలంగా మార్చుకుని.. ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని వెల్లడించారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీఐబీఎఫ్ ప్రతినిధులు జోషి, చక్రవర్తి, డా. సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# జగజ్జీవన్ రామ్ జీవితం సమాజానికి, దళితుల సంక్షేమానికి అంకితం

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: బాబూ జగజ్జీవన్ రామ్ జీవితం సమాజానికి, దళితుల సంక్షేమానికి అంకితం చేసారని అటువంటి మహానీయుని ఆదర్శంగా తీసుకుని అందరం సమాజ సేవకు పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ లో బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి పుష్ప మాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాబూ జగజ్జీవన్ రామ్ తండ్రి బ్రిటిష్ సైన్యంలో పనిచేసినప్పటికీ ఆయన రైతుగా స్థిరపడ్డారని, చిన్నతనంలోనే ధర్మ ప్రవర్తనలో ఉన్న బాబూజీ గురువులపై భక్తి చూపేవారని తెలిపారు. 1921లో మెట్రిక్ పూర్తి చేసిన జగజ్జీవన్ రామ్, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో కళాశాల విద్యను కొనసాగించారు.గాంధీ నాయకత్వంలో 1930లో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారని, బీహార్ శాసనమండలికి నామినేట్ అయ్యి తదుపరి బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని తెలిపారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లారని, నెహ్రూ ప్రభుత్వంలో, ఇందిరాగాంధీ ప్రభుత్వంలో మంత్రిగా నియమితులయ్యారని తెలిపారు. 1971లో ఇండో- పాకిస్తాన్ యుద్ధంలో కీలక పాత్ర పోషించారని, తరువాత ఉప ప్రధాని పదవి చేపట్టారన్నారు. ఆయన దళితుల కోసం పని చేస్తూ, సమాజంలో సమానత్వం కోసం పోరాడారని, దళిత నాయకులతో కలిసి సమాజ సంస్కరణల కోసం పాటు పడ్డారని వివరించారు. వ్యవసాయ మంత్రిగా దేశంలో ఆహార ఉత్పత్తి పెరిగడానికి కృషి చేసారని, రవాణా మరియు రైల్వే వ్యవస్థలను ఆధునీకరించారని, రక్షణ మంత్రిగా బంగ్లాదేశ్ యుద్ధంలో భారత్ కు విజయం సాదించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ కె. పద్మలత, సాంఘిక సంక్షేమ అధికారి జనార్ధన రావు, డిఆర్డిఎ, డ్వామ పిడీలు వి. మురళి, విద్యాసాగర్, ఉద్యాన సాఖాధికారి పి. రమేష్ కుమార్ రావు, ఎపిసి స్వామి నాయుడు, డిపి ఆర్ ఓ గోవింద రాజులు, డివిజినల్ పిఆర్ ఓ పండు రాములు, డీఎంహెచ్ డా. జమాల్ బాష, క్రీడాశాఖాధికారి జగన్మోహన్ రావు, ఇ ఇ బాలసుందర బాబు పాల్గొన్నారు.

# తంగుడుబిల్లీ లో చోరీ

## రెండు తులాల బంగారం 57 వేల నగదు అపహరణ



చీడీకాడ అస్త్రం ప్రతినిధి : మండలంలోని తంగుడు బిల్లి గ్రామంలో పట్టపగలు దొంగలు చొరబడి రెండు తులాల బంగారం 57 వేల నగలు అపహరించుకుపోయారని బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై బి సతీష్ తెలిపారు. శనివారం ఎస్సై విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.తంగుడుబిల్లి గ్రామానికి చెందిన వాకాడ రాందేవ్ తన భార్య, తో కలసి ఇంటికి తాళం వేసి, దేవరాపల్లి మండలంలోని వాకపల్లి గ్రామంలో గల తన అత్తగారు ఇంటికి ఉదయం సుమారు 11:30 గంటలకు వెళ్లారు. తిరిగి రాత్రి 09:00 గంలకు ఇంటికి వచ్చి చూసేసరికి ఇల్లు చిందర వందరగా ఉండడంతో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి దొంగతనం చేసినట్లు గుర్తించారని, ఆ దొంగతనంతో రెండు తులాల బంగారం 57 వేల నగదు అపహరించుకుపోయినట్లు గుర్తించి తమకు ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదు పై కేసు నమోదు చేసి, నేరస్థలం సందర్శించి, నేరస్థలంలో క్లూస్ సహాయంతో సాక్ష్యాలను సేకరిస్తున్న చీడికాడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఇక చర్చిల ఆస్తులపై గురి!

(మొదటి పేజీ తరువాయి)

మారిన నేపథ్యంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఇందుకు సంబంధించి రాహుల్ గాంధీ శనివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నడిచే 'ఆర్గనైజర్'లోని కథనాన్ని ఉదహరించారు. కాథలిక్ సంస్థలకు దేశవ్యాప్తంగా 7 కోట్ల హెక్టార్ల భూములున్నాయని, ఇంత భారీగా భూములున్న ప్రభుత్వేతర సంస్థ ఇదేనంటూ అందులో పేర్కొన్నారని రాహుల్ తెలిపారు. ఆర్ఎస్ఎస్ కన్ను ఇప్పుడిక కాథలిక్ భూములపై పడినట్లు ఈ కథనంతో అర్థమవుతోందని ఆరోపించారు. ముస్లిం వర్గం ఆస్తులే లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బిల్లు ఇతర వర్గాలకు లక్ష్యంగా చేసుకోవడానికి ఒక ఉదాహరణగా ఉంటుందని రాహుల్ శనివారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. అతి త్వరలోనే క్రైస్తవుల ఆస్తులపై ఆర్ఎస్ఎస్ దృష్టి పడనుందని ఆయన జోస్యం చెప్పారు. 'ఇటువంటి దాడుల నుంచి మనకు రక్షణ కల్పించే ఏకైక సాధన రాజ్యాంగం. రాజ్యాంగాన్ని మనం కలిసికట్టుగా పరిరక్షించుకుందాం'అని పిలుపునిచ్చారు. ఇండియన్ చర్చ్ యాక్ట్%-%1927 ప్రకారం బ్రిటిషర్ల పాలనలో కాథలిక్ సంస్థలు అత్యధికంగా భూములు సంపాదించుకున్నట్లు ఆర్గనైజర్ కథనం పేర్కొంది. అయితే, వలస పాలనలో లీజుకిచ్చిన భూములను చర్చి ఆస్తులుగా పరిగణనలోకి రావంటూ 1965లో భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేసింది.

3
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
ఆదివారం 6 -4-2025

# యువత కు ఆదర్శప్రాయుడు జగ్జీవన్ రామ్

## ఎమ్మెల్యే ఉగ్రనరసింహ రెడ్డి



కనిగిరి అస్త్రం ప్రతినిధి : యువతకు ఆదర్శప్రాయుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు బాబుజగ్జీవన్ రామ్ అని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి నిపురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 50 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఓటమి ఎరగని గొప్ప నాయకుడని అన్నారు. స్వాతంత్ర పోరాటంలోమహాత్మా గాంధీ వెంట నడిచి పోరాటంలో పాల్గొన్న నేత అని కొనియాడారు. ఆనాడు చదువుకునే అవకాశాలు లేక కుల వివక్షను ఎదుర్కొంటున్న సమయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్లు రాస్తే వాటి అమలు కోసంపార్లమెంట్లో రిజర్వేషన్లుకు చట్టం చేపించి దళితులజీవితాల్లో వెలుగులు నింపిన మహానేత గా నిలిచారన్నారు. పార్లమెంట్లో అనేక పదవులు అనుభవించి ఆ పదవులకే వన్నె తెచ్చి భారతదేశ పునర్నిర్మాణంలో కీలకంగా పనిచేసిన గొప్ప పరిపాలన దక్షకుడుబాబు జగ్జీవన్ రావ్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి , వివిఆర్ మనోహర్రావు, దొడ్డవెంకటసుబ్బారెడ్డి ,రాచమల్ల శ్రీనివాసులు రెడ్డి, చింతలపూడి తిరుపాలు షేక్ ఫిరోజ్, తాతపూడి ప్రతాప్, బుజ్జి, ఐ వి నారాయణ, సిద్ధాంతి బారాయి మామ్, కెవిఎస్ గౌడ్, పాతూరు నాగ, డి శివకాశయ్య,పి.మాలకొండలరావు, తాతపూడి జాన్సన్, కిరణ్ నాయకులు పాల్గొన్నారు.





# శ్యామలఫౌండేషన్ చైర్మన్ కాశిరెడ్డి సేవలు అభినందనీయం

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి

కనిగిరి అస్త్రం ప్రతినిధి: శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి సేవలు అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్ర లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కనిగిరి ప్రభుత్వ కార్యాలయాల సముదాయమైన కనిగిరి పోలీస్ స్టేషన్ ప్రాంతం లో చర్చి సెంటర్లో, మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రలను ప్రారంభించిన అనంతరం డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ శ్యామల కాశిరెడ్డి ఉన్నత ఆశయంతో తన తండ్రి గారి పేరున ఫౌండేషన్ స్థాపించి గత 13 సంవత్సరాల నుండి విద్యార్థుల కు టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తునారన్నారు. వేసవికాలంలో చలి వేంద్రలు ఏర్పాటుతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం హర్షనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, షేక్ జంషీర్,షేక్ ఫిరోజ్,వివిఆర్ మనోహర్ రావు,జానీ,రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన బచ్చు వెంగళరావు గుప్తా



కనిగిరి : అస్త్రం న్యూస్: కనిగిరి నియోజకవర్గప్రజలకు, మా శ్రేయోభిలాషులకు, మిత్రులకు, మా ఎల్ఐసి కస్టమర్ దేవుళ్లకు, కనిగిరి శ్రీ రామ భక్త సమాజం సంయుక్త కోశాధికారి బచ్చు వెంగలరావు గుప్తా శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ శ్రీరాములవారు వసంత రుతువు చైత్ర శుద్ధ నవమి పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతా యుగంలో జన్మించారు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగిందని, సీతా సమేతంగా అయోధ్యలో శ్రీరాముల వారి పట్టాభిషేకం జరిగిందని చరిత్ర చెబుతుందని ఆయన అన్నారు. ఆదివారం శ్రీరామనవమి పండుగ అందరూ భక్తి శ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# ప్రజలందరిపై రాముని దీవెనలు : ఎడ్లూరి బాలు




కందుకూరు అస్త్రం ప్రతినిధి: ప్రజలందరిపై రాముని ఆశీస్సులు తప్పక ఉంటాయని"రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కరిస్ట్ ) ఆంధ్రప్రదేశ్ శాఖ కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎండ్లూరి. బాలు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి పండుగను జరుపుకోవాలని, ఆ శ్రీరామచంద్రమూర్తి కృపకు పాత్రులు కావాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# తల్లితండ్రుల్లారా పిల్లలపై నిఘా పెట్టండి : ఎస్సై శ్రీరామ్




కనిగిరి అస్త్రం ప్రతినిధి : ప్రస్తుతం టెన్త్ ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాయి కావున తల్లితండ్రులు తమ పిల్లలపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని కనిగిరి ఎస్సై శ్రీరామ్ సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరీక్షలు పూర్తయ్యాయి అని భావించిన విద్యార్థులు స్నేహితులతో కలిసి చెరువులో ఈతలకు వెళ్తారని, ఈతలు రాకపోతే ప్రాణాలు కోల్పోతారని, ఇటువంటి సంఘటన అనేకం చూస్తున్నామని, కావున పిల్లలు ఎక్కడికి వెళు తున్నారు ఏం చేస్తున్నారు అన్నది గమనించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థులు తండ్రి జేబులోంచి డబ్బులు తీసి జూదాలకు మత్తు పానీయాలకు బానిసలు అయ్యే అవకాశాలు లేకపోలేదని, అదే కాకుండా తండ్రి ఇంటికి వచ్చిన అనంతరం ద్విచక్ర వాహనాలు తీసుకొని రాష్ డ్రైవింగ్ చేస్తూ తమ ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ఎదుటివారి ని ఆసుపత్రిలో పాలు చేస్తున్న సంఘటనలు కూడా అనేకం చూస్తున్నామన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే వారిపై కేసుల నమోదు చేయడమే కాకుండా తల్లితండ్రులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని కావున పిల్లలు ద్విచక్ర వాహనాలు తీయకుండా వారికి బైక్ తాళాలు అందకుండా కనిపెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మరి కొంతమంది క్రికెట్ బెట్టింగులు పాల్గొంటూ తమ జీవితాలను నాశనం చేసుకునేందుకు శ్రద్ధ చూపుతారని ప్రతి విషయాన్ని తల్లితండ్రులు గమనించి వారిపై నిఘా పెట్టాల్సిన తరుణం ఇదే అన్నారు. ఖాళీగా ఉన్నాము కదా అని సికార్లు చేస్తూ అమ్మాయిలను ఏడిపించడం చేస్తుంటారని అటువంటి వాటికి ఆస్కారం లేకుండా తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఇవి టీజింగ్కి పాల్పడిన అమ్మాయిలను ఏడిపించిన చట్ట పరంగా చర్యలు తీసుకోక తప్పదని కావున ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలపై నిగా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా విచ్చలవిడిగా విడిచిపెట్టి అనంతరం బాధపడే కన్నా ముందుగానే విద్యార్థులను గమనిస్తూ ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చట్టపరంగా చర్యలు తప్పవని, శిక్షలకు గురైతే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని, ప్రతి తల్లి తండ్రి గమనించి విద్యార్థులను ఒక గంట కనిపెడుతూ వారి భవిష్యత్తుకు పునాదులు వేయాల్సిన కరణం ఇదే అన్నారు.



# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

పామూరు, అస్త్రం ఏప్రిల్ 5 భారత దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది డా.బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ప్రజా సంఘాల నాయకులు నిర్వహించారు. 117 వ జయంతి పురస్కరించుకొని స్థానిక జూనియర్ కాలేజీ ప్రాంగణంలో గల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో దళిత నాయకులు బద్దిపూడి మార్కు, ఎంఈఎఫ్ నాయకులు రచూరి ఏలీయా, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, అణగారిన ప్రజలకు సమాన హక్కుల కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్ అని అన్నారు.స్వాతంత్ర్య సమర యోధులు,మానవతావాది, మహోన్నతమూర్తి, పదవులకే వన్నె తెచ్చిన అజాతశత్రువు, కార్మిక పక్షపాతి డా. బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు .ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోని ఉన్నంతంగా ఎదగాలని కోరారు.ఎన్నో శాఖలకు మంత్రిగా ఉప ప్రధానిగా బాబూజీ 30 ఏళ్లకు పైగా అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పోతుల ప్రభాకర్, పి రమేష్,రవి,అరుణ్, ఉపాధ్యాయులు ప్రభాకర్, వినోద్, లాజర్, పాల్ మైనార్టీ నాయకులు సుభాని, చికెన్ నాయబా తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త బాబు,దేశ మాజీ ఉప ప్రధానిగా జగ్జీవన్ రావు జీవితం స్ఫూర్తిదాయకం: బీసీ సంక్షేమ సంఘం -కనిగిరి నియోజకవర్గం

నియోజకవర్గం అధ్యక్షులు ఎస్.కె నాయక్ రసూల్ ఆదేశాల మేరకు శనివారం కనిగిరి పట్టణంలోని సర్కిల్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో నియోజవర్గ ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, కోశాధికారి పట్నం నరసింహులు, గౌరవ అధ్యక్షుడు దేవరాజు గట్టు శివ కాశయ్య, ప్రముఖ లాయర్ పాశం పిచ్చయ్య, ఉపాధ్యక్షుడు ద్రోణాదుల చెంచులు,మహిళా ఉపాధ్యక్షురాలు నల్ల బోతుల దొరసాని, టీడీపీ పట్టణ బీసీ సెల్ చింతలపూడి తిరుపాలు, మాచర్ల సుబ్బయ్య లక్ష్మయ్య, టీడీపీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, హరికృష్ణ, సంజీవ్, చంద్ర, వలేపు వి. కుమార్, జి నారాయణమ్మ , కాసుల శ్రీరామ్, చింతలపూడి సాగర్ , జానీ, వీర నరసింహస్వామి తదితరులు బిసి సోదరులు పాల్గొన్నారు.



# జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగ కారుణ్య నియామకం ఉత్తర్వులు

చంద్రశేఖరపురం, అస్త్రం ఏప్రిల్ 5: చంద్రశేఖరపురం మండలం లోని మిట్టపాలెం గ్రామంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకుడు మంకాల సత్యనారాయణ శర్మ గారి అకాల మరణం తో వారి కుమారుడు మంకాళ నారాయణ స్వామి కి దేవస్థానం లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం కారుణ్య నియామకం ఉత్తర్వులు కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహ రెడ్డి చేతులు మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణస్వామి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ సిబ్బంది డోలా శ్రీనివాసులు పాల్గొన్నారు



సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
# అస్త్రం
ప్రజల
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
ఆదివారం 6 -4-2025


## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

చంద్రశేఖరపురం,అస్త్రం, ఏప్రిల్ 5: మండలంలోని అంబవరం గ్రామంలో దాతల సహకారంతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సౌకర్యార్థం దాతలు ముందుకు రావడం చాలా అభినందనీయ విషయం అన్నారు సొంత నిధులతో ప్లాంట్ నిర్మించి మంచినీరు సరఫరా చేసేందుకు సహకరించిన దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంబవరం సర్పంచ్ కొండూరి కొండయ్య మాజీ సర్పంచ్ జీ. వెంకట్రామరాజు ముప్పాళ్ళ శ్యామ్ సుందర్ రాజు కొండూరు వెంకటయ్య భైరవకోన ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ ముప్పాల కృష్ణంరాజు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు ఎన్. సి. మాలకొండయ్య చెరుకుపల్లి వెంకటరెడ్డి మద్దులూరి వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు



## మీసాల సురేంద్రకు ఎంబిబిఎస్ డాక్టరేట్



కనిగిరి అస్త్రం ప్రతినిధీ: కనిగిరి మండలం తమటం వారి పల్లి గ్రామానికి చెందిన మీసాల సురేంద్ర ఎంబిబిఎస్ లో డాక్టర్ పట్టా సాధించారు. హైదరాబాదులోని మల్లారెడ్డి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సురేంద్రకు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేశారు. సురేంద్ర ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు కంచర్ల వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించారు. పదోతరగతి కృష్ణవేణి ప్రైవేట్ ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ విజయవాడ శ్రీ చైతన్య కళాశాల లో, ఎంబిబిఎస్ డిగ్రీ హైదరాబాద్ లోని మల్లారెడ్డి వైద్య కళాశాలలో పూర్తి చేశారు. సురేంద్ర ను కుటుంబీకులు గ్రామస్తులు అభినందించారు.

## పొన్నలూరులో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను





పొన్నలూరు :అస్త్రం న్యూస్: మండల వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. సందర్భంగా వైసీపీ నాయకులు దేశ అభ్యున్నతకు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి సిరిగిరి గోపాల్ రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి మన్నెం చిన్న వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ సీపీ కార్యాచరణ కార్యదర్శి కాటా మాధవరావు, వైసీపీ నియోజకవర్గ వికలాంగుల విభాగం అధ్యక్షుడు నూకతోటి ఏడుకొండలు, వైసీపీ కొండ నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షుడు యర్రా రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, చవటపాలెం సర్పంచ్ అనుమోలు ప్రసాదు, దాసరి రవి, నవులూరి మధు, ముత్తంగి మహేష్, కాటా మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి



యాంకర్ పార్ట్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సర్కిల్ కార్యాలయం వద్దగల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కనిగిరి మండల వైసీపీ అధ్యక్షులు, మరియు జడ్పిటిసి సభ్యులు మడతల కస్తూరి రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారతదేశ మాజీ ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ ఎంతగానో కృషి చేశారని కస్తూరి రెడ్డి అన్నారు.

## వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో రబీ సీజన్ సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆర్డీవో రాణి సుస్మిత ప్రారంభించారు. తేమ శాతాన్ని పరిశీలించి రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను శాసనసభ్యులు ఆదేశించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ధాన్యం కొనుగోలు చేయడానికి వ్యవసాయ అధికారులు ప్రత్యేక వాట్సాప్ నెంబర్ క్రియేట్ చేశారని దాని రైతులందరూ ఉపయోగించుకోవాలని ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాలో డబ్బులు జమవుతాయని గత ప్రభుత్వం ఇచ్చిన ధర కంటే ఇప్పుడు అధిక ధరకు కొనుగోలు చేసి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ రెడ్డి దిసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని, సర్పంచ్ తానేటి కుమారి, ఉప సర్పంచ్ కలగల సుబ్బారావు, జడ్పిటిసి బొంత వెంకటలక్ష్మి జనసేన మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గంగు మల్ల స్వామి, మండల అధికారులు ఉద్యాన శాఖ అధికారులు రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని ఎం. అలమండ గ్రామంలో బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. మహాజన సోషలిస్ట్ నియోజకవర్గ నాయకులు కంటిపాము కిల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అనకాపల్లి జిల్లా మాదిగ ఉద్యోగాల జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాసరావు మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ఆయన అడుగుజాడల్లో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రావాడ దేముడు, సీనియర్ నాయకులు చిన్నం ముసలయ్య, చిన్నం నూకరాజు, త్రిమూర్తులు, మహాలక్ష్మి, ఈశ్వరమ్మ గొల్లపల్లి పార్వతి యువజన సంఘం సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి




కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్117వ జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే ముప్పిడివెంకటేశ్వరరావు పాల్గొని జగ్జీవన్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దళిత జాతి ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గ ప్రజల కోసం ఆయన అనేక సేవలు చేశారని రక్షణ శాఖ మంత్రిగా ఆయన పనిచేసే భారతదేశానికి చారిత్రాత్మక విజయం అందించారని వ్యవసాయ శాఖ మంత్రిగా చేస్తూ రైతుల కోసం కార్మికుల కోసం అనేక చట్టాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమానికి దిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని, వైస్ సర్పంచ్ కలగల సుబ్బారావు, జనసేన పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు జనసేన పార్టీ సీనియర్ నాయకులు గంగుమల్ల స్వామి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నాగబాబును మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన సైనికులు




నర్సీపట్నం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: ఇటీవల నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన కొణిదెల నాగబాబును జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర పిఠాపురంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగబాబుకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించారు. త్వరలో నర్సీపట్నం నియోజకవర్గ పర్యటకు రావాలని నాగబాబును ఆహ్వానించారు. దీనిపై నాగబాబు తప్పనిసరిగా త్వరలో నర్సీపట్నంలో పర్యటిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్ పాల్గొన్నారు.



## కించుమండ లో కుండపోత వర్షం

### సరైన డ్రైనేజీ కనెక్టివిటీ లేక చెత్త మయమైన హైవే

### సంతబయలులో సోలార్ డ్రైనేజీ నిర్మించాలి

డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి: శుక్రవారం రాత్రి కురిసిన కుండపోత వర్షం కారణంగా ఊర్లో షాపులలో ఉన్న చెత్త మురుగు నీరంతాను హైవే రోడ్డు పైకి కొట్టుకొని రావడంతో రోడ్డు అంత చెత్తతో జలమయంగా కనిపించింది. ఈ దృశ్యం డుంబ్రిగుడ మండల కేంద్రమైన కించు మండ గ్రామంలో హైవే రోడ్డు పైకి కనిపించింది. ఎన్ హెచ్ ఫైవ్ 516 ఈ వేసిన నాసిరకం డ్రైనేజీ వల్లే ఈ చెత్తంతా రోడ్డుపైకి వచ్చిందని గ్రామస్తులు అంటున్నారు. ఈ విషయాన్ని కించుమండ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నోసార్లు హైవే వారికి విన్నవించిన మాకు తెలుసు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారే కానీ సమస్యల పరిష్కరించడం లేదు. దీనివల్ల పంచాయితీకి పని భారం పెరిగింది అంటూ సరైన సిస్టమేటిగ్గా గ్రామ డ్రైనేజీ నుండి వచ్చే చెత్తను హైవే డ్రైవింగ్ కు లింక్ ఇచ్చి ఉంటే చెత్త రోడ్డుపైకి వచ్చేది కాదన్నారు. రోడ్డు ప్రక్కన నివాసం ఉంటున్న గ్రామస్తులు చెత్త నుండి వచ్చే దుర్వాసన వల్ల ఇబ్బంది పడుతున్నమంటూ ఆవేదన వ్యక్తపరిచారు. అదే మాదిరిగా హైవే వారు రోడ్డు వేశారు కానీ సోలార్ లైట్లు మరిచారు అంటే గ్రామస్తులు వాపోతున్నారు. కించుమండ పంచాయతీ పరిధి మార్కెట్ పాయింట్ అయినా సంతబైలులో డ్రైనేజ్ తో పాటు ఇరువైపులా సోలార్ లైట్లు వేయాలని గ్రామస్తులు రైతులు చిరు వ్యాపారులు కోరుకుంటున్నారు. బుధవారం జరుగు వారపు సంతలో రైతులు పండించిన పంటను మంగళవారం రాత్రి తెచ్చుకుని బసచేస్తారు రాత్రి సమయంలో విద్యుత్ దీపాలు లేని సమయంలో దొంగల బెడద ఉంటుందాని అందుకే సోలార్ లైట్స్ వెయ్యాలని కోరుకుంటున్నమన్నారు .ఇకనైనా జిల్లా యంత్రాంగం కలెక్టర్.పిఓ.హైవే ఎన్ హెచ్ ఫైవ్ 516 ఈ పి.డి గారితో మాట్లాడి డ్రైనేజీ సోలార్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## విద్యుత్ షాక్ గురై యువకుడు మృతి



చీడికాడ అస్త్రం ప్రతినిధి : మండలంలో ఓ యువకుడు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై బి సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని దిబ్బపాలెం గ్రామానికి చెందిన కరణం సురేష్ ( 17) శనివారం మధ్యాహ్నం సుమారు 01:30 సమయంలో అదే గ్రామంలోని తన పెద్దమ్మ ఇంటికి వచ్చి ఉండగా, టవల్ తన పెద్దమ్మ ఇంటి ము0దు . ఉన్న విద్యుత్ వైర్లుపై పడడంతో టవల్ ను మాప్స్టిక్ తో తీసే క్రమంలో విద్యుత్ షాక్ తగలటంతో బాధితుడిని వెంటనే చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అప్పటికే చనిపోయి నట్లు డ్యూటీ డాక్టర్లు నిర్ధారించి, ఎమ్మెల్సీ పంపించారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం, అనకాపల్లి ఎన్టీఆర్ఆసుపత్రికి పంపించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

5
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం 6 -4-2025

# సింహాచలేసుని కళ్యాణానికి స్పీకర్ కు ఆహ్వానం



నర్సీపట్నం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: సింహాచలం దేవస్థానం ఈవో సుబ్బారావు శనివారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏప్రిల్ 8న జరిగే శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం, ఏప్రిల్ 30న జరిగే చందనోత్సవానికి ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి దంపతులకు ఈవో సుబ్బారావు అందజేశారు.దేవస్థానం వేద పండితులచే ఆశీర్వచనాలు చెప్పించి, దేవస్థానానికి ప్రత్యేకంగా ముద్రించిన పంచాంగం, స్వామి వారి తీర్థప్రసాదాలను స్పీకర్ దంపతులకు అందజేశారు. స్వామివారి సేవలో పాల్గొనాల్సిన విధంగా , ఈ మహోత్సవాల్లో భాగస్వామ్యంగా ఉండాలని ఈవో కోరారు.

# భూములను కబ్జా చేస్తున్న సర్పంచ్???







చోడవరం అస్త్రం ప్రతినిధి/ఉత్తరాంధ్ర బ్యూరో:

**గ్రామానికి చెందిన ప్రభుత్వ భూములను గ్రామ సర్పంచ్ కబ్జా చేస్తూ విక్రయాలు చేస్తున్నారంటూ గ్రామానికి చెందిన మారునాయుడు మండల స్థాయి అధికారులకు, జిల్లా అధికారులకు, ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. గ్రామంలో ప్రభుత్వ ఆస్తులను కాపాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పరచాల్సిన ఓ ప్రజా ప్రతినిధి గ్రామానికి చెందిన గ్రామ కంటాలను విక్రయించడమే కాకుండా, ప్రభుత్వ భూములను కబ్జా చేసి స్వాహా చేయడం పై పూర్తి ఆధారాలతో అధికారులకు ఫిర్యాదులు చేస్తున్న స్పందించకపోవడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని జన్నవరం గ్రామం లో చోటుచేసుకున్న సంఘటనకు సంబంధించి అదే గ్రామానికి చెందిన సాలాపు మారునాయుడు, లిఖితపూర్వకంగా, పూర్తి ఆధారాలతో విలేకరులకు అందించిన వివరాలిలా ఉన్నాయి.**

జన్నవరం గ్రామంలో తాను వృత్తిరీత్యా వ్యవసాయం చేసుకొని జీవించుచున్నాననీ. తనకు జీవనాధారం కోసం ఆవులను, గేదల తో పాడిచేసుకుంటున్నాననీ. అలా మా గ్రామం లో చాల మంది రైతులు తనవలె పాడి చేసుకుంటూ జీవించుచున్నారన్నారు. అలా మా అందరికోసం గ్రామం లో ఒక బల్క మిల్క్ కూలింగ్ సెంటర్ ఏర్పాటు చేసుకుంటే తమ యొక్క పాలు నిల్వ చేసుకొని కంపెనీ వారికి ఇచ్చుకొనుటకు వీలుగా ఉంటుందని గ్రామం లో పాడి రైతులు నిర్ణయించుకొని పంచాయతీ వారికి తెలుపగా పంచాయతీ పాలక వర్గం వారు అందరు కలసి తేదీ 2021 జూలై 26న గ్రామా కంఠం సర్వే నెంబర్ 60 లో పంచాయతీ కి చెందిన స్థలం సుమారు 600 గజాలు బల్క మిల్క్ కూలింగ్ సెంటర్ ఏర్పాటు చేసుకొనుటకు తీర్మానించి, గ్రామం లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మాణం చెయ్యాలని నిర్ణయించారన్నారు. అయితే ఆ స్థలం లో విస్సరపు అమ్మాజి భర్త సూరిబాబు చీడికాడ మండలం చిన్నగోగడ నుండి వచ్చి సుమారు 300 గజాలు స్థలం ఆక్రమించి ఇల్లు నిర్మించుకున్నారన్నారు. అప్పటి అధికార పార్టీ వైయస్సార్సీపి మద్దతుదారు ఐన గ్రామా సర్పంచ్ కోసిన సన్యాసిరావు ఆమె దగ్గర డబ్బులు తీసుకొని పంచాయతీ చెందిన బల్క మిల్క్ కూలింగ్ సెంటర్ కి తీర్మానం చేసిన స్థలం లో ఆమెకు పంచాయతీ అప్రూవల్ లేకుండా ఇల్లు కట్టించారని,గ్రామం లో పాడి రైతులు ఎంత చెప్పిన గ్రామం కి చెందిన స్థలం డబ్బులు తీసుకొని అమ్మాజీ కి అమ్మేసినారని.తమ గ్రామం లో రైతులకు చదువు లేకపోవడం వలన ఎవరు ఏమి చెయ్యలేక పోయారని తెలిపారు. తానుఈ విషయమై 2023 ఆగస్టు 5న చోడవరం ఎంపీడీవో కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.వారు ఆపలేదని, 2023 ఆగస్టు 7 న జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు ఇచ్చిన ఆ అక్రమ నిర్మాణం ఆపలేదని.2023 ఆగస్టు 4 న అనకాపల్లి రెవిన్యూ డివిజినల్ అధికారికి ఫిర్యాదు ఇచ్చిన అక్రమ నిర్మాణం ఆపలేదని, 2023 జూన్ 26 న చోడవరం తహసిల్దార్ చోడవరం కి ఫిర్యాదు ఇచ్చిన అక్రమ నిర్మాణం ఆపలేదని,2023 జూలై 9న జగనన్న కి చెబుదాం కి ఫిర్యాదు ఇచ్చిన అక్రమ నిర్మాణం ఆపలేదని. 2024 జనవరి 29న ప్రజాదర్బార్ కార్యక్రమం లో సీఎం కి కంప్లైంట్ ఇచ్చిన అక్రమ నిర్మాణం ఆపలేదని. అప్పటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అండదండలతో పంచాయతీ స్థలం లో దర్జాగా ఆక్రమించి సర్పంచ్ అండదండలతో నిర్మాణం చేశారన్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి పంచాయతీ స్థలం లో చేపట్టిన అక్రమ నిర్మాణం తొలగించి ఆ స్థలం పంచాయతీ కి అప్పగించి 26-07-2021 తీర్మానం ప్రకారం గ్రామా ప్రజలు రైతులు అవసరార్థం బల్క మిల్క్ కూలింగ్ సెంటర్ నిర్మించాలని ఆయన కోరారు. అయితే ఈ ఆక్రమణలపై, ప్రభుత్వ భూముల విక్రయాలపై తాను అధికారులకు ఫిర్యాదు చేస్తున్నానంటూ సర్పంచ్ కొంతమంది చే తనపై దాడి చేయించేందుకు ప్రయత్నించారని ఈ విషయం కూడా సంబంధిత పోలీసులకు ఫిర్యాదు చేసిన స్పందించలేదని బాధితులు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు. అయితే ఈ విషయమై చోడవరం ఎంపీడీవో ఆంజనేయులును అస్త్రం ప్రతినిధి ఫోనులో సంప్రదించగా ఒక వర్గం ప్రైవేట్ భూమిని, ఒక వర్గం పంచాయతీ భూమిని ఫిర్యాదు చేశారని, దీనిపై ఈవోపీఆర్డిచే విచారణ చేయిస్తున్నానని, రెవెన్యూ అధికారుల సహకారంతో ఆ భూమి పంచాయతీగా ప్రైవేట్ గా తెలుసుకోవడం జరుగుతుందని, విచారణ చేసి నిజ నిజాలు తెలుసుకునేందుకు కొంత సమయం పడుతుందని ప్రైవేట్ భూమి అయితే అది ప్రైవేట్ ఎలా అయింది, అన్నదానిపై కూడా పూర్తిగా విచారించడం జరుగుతుందన్నారు.

**వ్యతిరేకిస్తూ, ఫిర్యాదులు చేస్తున్న మారునాయుడు.!**

**స్పందించని అధికారులు!**

**సీఎం పేసీకి సైతం ఫిర్యాదు!!!**







## అంగన్వాడి కార్యకర్త, ఆయా పోష్టులకు దరఖాస్తులు ఆహ్వానం

చోడవరం అస్త్రం ప్రతినిధి: రావికమతం ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు పరిధి లో ఖాళీ గా వున్న అంగన్వాడి కార్యకర్త, ఆయా పోస్టులకు అర్హు లైన అభ్య అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ (ఎఫ్.ఎ.సి) ఎస్. పుష్ప దేవి శనివారం ఓ ప్రకటనలో కోరారు. చోడవరం మండలంలో గౌరీపట్నం-3 కార్యకర్త పోస్టు ఎస్సీ కేటగిరీకి, గౌరీపట్నం 2, గాంధీ గ్రామం 3 ఆయా పోష్టు ఎస్సీ కేటగిరీకి కేటాయించినట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తులను రావికమతం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అందజేయవలసిందిగా కోరారు.

## ఉపాధ్యాయుని ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణ కార్యక్రమం

చోడవరం అస్త్రం ప్రతినిధి : మన విధులు నిర్వహించాం ఇంటికి పోదాం ఎవరేలా పోతే మనకేంటి అనుకునే పరిస్థితి సమాజంలో ఎదుటివాడు ప్రమాదాల బారిన పడకూడదని భావించిన ఉపాధ్యాయుడు ప్రమాదాల నివారణకు తనవంతు కృషి చేస్తున్నారు.చోడవరం నుండి అనకాపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో కల్వర్టు గోడలు గత నాలుగు సంవత్సరాల నుంచి కూలిపోయి చాలా ప్రమాదకరంగా మారాయి .చాలా ప్రమాదాలు కూడా జరిగాయి. అయినా సరే అధికారులు పట్టించుకోవడం లేదని, కనీసం రాత్రిపూట ప్రయాణికులను అలర్ట్ చేయడం కోసం రేడియం హెచ్చరిక బోర్డులు కూడా పెట్టకపోవడం దురదృష్టకరమని. కల్వర్టు ప్రధాన రహదారిలో చాలా ఇరుకుగా ఉండటంతో ప్రయాణికులు అదేవిధంగా చెరుకు బళ్ళు భయంగా ప్రయాణం చేయాల్సివస్తుందని, రెండు వారాల క్రితం వెంకన్నపాలెం దగ్గర ప్రమాదం జరిగి ఓ చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయని, అనంతరం అధికారులు తాత్కాలికంగా ఇటుకతో గోడ కట్టి సున్నం వేయడం జరిగిందని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ పని ఎందుకు చేయలేదని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఏదైనా ప్రమాదం జరిగి మనుషులు చచ్చిపోతే తప్ప అధికారులు కళ్ళు తెరవరా ప్రయాణికులు ప్రాణాలంటే అధికారులకు అంత చులకనా అని ఆయన ప్రశ్నించారు. అధికారుల స్పందించకపోవడంతో తన వంతు ప్రయత్నం గా ఈ కార్యక్రమం చేపట్టినట్లు గోవింద్ మాస్టారు విలేకరులకు తెలిపారు.



సామాన్యుడి ఆయుధం
6
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం 6 -4-2025



## ఘనంగా జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

చీడికాడ అస్త్రం ప్రతినిధి: మండలంలోనిజైతవరం గ్రామంలో శనివారం మహాజన సోషలిస్ట్ నియోజకవర్గ నాయకులు మారడపూడి నాగరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజీవన్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా, అనకాపల్లి జిల్లా మాదిగ ఉద్యోగాలు జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాసరావు, డాక్టర్ బాబు జగజీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఉప ప్రధానిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, న్యాయశాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా, తంతి తపాలా శాఖ మంత్రిగా పలు ఉన్నత పదవులు అలంకరించిన మహోన్నతమైన వ్యక్తన్నారు.1972 భారతదేశానికి ఆహారం కొరత సమయంలో నూతన వంగడాలు ప్రవేశపెట్టారని, గొరిల్లా యుద్ధ పోరాటాన్ని ప్రవేశపెట్టాడని. రక్షణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ దేశాన్ని రక్షించాడని, ఈ దేశానికి ఎన్నో సేవలు అందించరన్నారు. డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు , ఎం ఎస్ పి చిడికాడ మండలం అధ్యక్షులు ఏలుసూరి రావాడ దేముడు బాబు, ఎమ్మార్పీఎస్ మాడుగుల నియోజకవర్గం నాయకులు రావాడ రాము, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కలిగొట్ల వరహాల మూర్తి, బేన్నవోలు జగ్గప్పారావు, జైతవరం డాక్టర్ బాబు జగజీవన్ రామ్ యువజన సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రహదారులు మరమ్మత్తులు చేయించండి

### ప్రజల ప్రాణాలు కాపాడండి

### సి.పి.ఐ. జిల్లా సమితి సబ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు




చోడవరం అస్త్రం ప్రతినిధి : అనకాపల్లి - చోడవరం ప్రధాన రహదారులు మరమ్మత్తులు చేపట్టి, పలు ప్రమాదాలతో గాలిలో కలసిపోతున్న ప్రజలు ప్రాణాలు కాపాడవలసిందిగా డిమాండ్ చేస్తూ సిపిఐ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడు రెడ్డిపల్లి మాట్లాడుతూ అన్ని రహదారుల్లో భారీ గోతులు ఏర్పడటం తో తరచూ పలు ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు పోతున్నాయని, దీని కారణంగా కుటుంభాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. దీనికి కారణం ప్రజలు ప్రాణాలు గాలిలో కలసి పోతున్నను రహదారులు బాగు చేయించని అధికారులదా, ఊకదంపుడు కబుర్లు చెప్పే ప్రజా ప్రతినిధులదా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు వాగ్దానాలు చేసిన కూటమి ప్రభుత్వం, అధికారం చేపట్టి 9 నెలలు కాలంలో కార్మికులు, కర్షకులు, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని తెలిపారు. తక్షణమే గోతులుగా మారిన రహదారులన్నింటిని మరమ్మత్తులు చేపట్టి ప్రజలు ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు.

## బీభత్సం సృష్టించిన అకాల వర్షం





కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : శనివారం మండలంలో కురిసిన వర్షం బీభత్సం సృష్టించింది. పలుచోట్ల చెట్లు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కొమ్మిక లో అకాల వర్షంకు తోడు జోరుగాలికి మండలంలోని కొమ్మిక లో విద్యుత్ స్తంభాలు తాడిచెట్లు విరిగిపడ్డాయి. కరెంటు స్తంభాలు, చెట్లు రహదారిపై పడడంతో రవాణాకు ఆటంకం ఏర్పడింది. కొమ్మిక నుంచి గింజర్తి చింతలపూడి వెళ్లే వాహనాలు కు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు.

## గ్రామాలు ఇలా.....

# రోగాలు రావంటే ఎలా!

### పూడుకుపోయిన డ్రైనేజీలు. శిధిలావస్థకు చేరిన బోర్లా ప్లాట్ఫారాలు!... ఎక్కడ మురికి అక్కడే!

### దుర్గంధం వెదజల్లడమే కాకుండా విజృంభిస్తున్న దోమలు.

### అధికారులకు తెలిపిన స్పందించడం లేదంటున్న పాటూరి.





చీడికాడ అస్త్రం ప్రతినిధి : తమ గ్రామంలో డ్రైనేజీలు పూడుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్న పంచాయతీ కానీ అధికారులు స్పందించడం లేదని గ్రామానికి చెందిన వైసిపి నేత పాటూరి రమణ ఆవేదన వ్యక్తపరిచారు.అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని మంచాల గ్రామంలో చాలా కాలం నుండి బోర్ల ప్లాటుఫారాలు పాడైపోయి మురికి నీరు, వర్షపు నీరుతో కలిషితమైన నీరు ప్రజలు తాగవలసి వస్తుందనీ, డ్రైనేజీలు పూడుకుపోయి మురికి నీరు ఎక్కడికక్కడే నిల్వ ఉండి దోమల ఆవాస కేంద్రాలుగా మారాయన్నారు. డ్రైనేజీలు శుభ్రం చేయక, అంటూ వ్యాధులు లాంటి మలేరియా, డెంగీ జ్వరాలు వస్తున్నాయనీ, ఎన్నో సార్లు పంచాయతీ పాలక వర్గ దృష్టికి తీసుకువెళ్లిన, పంచాయతీ కార్యదర్శికి తెలియపరిచిన పరిష్కారం జరగలేదన్నారు. గ్రామం దుర్గంధం వెదజల్లడమే కాకుండా మురికి నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశాలు అధికంగా ఉన్నాయని వర్షాకాలం ప్రారంభమైతే గ్రామమంతా జ్వరాలతో నిండిపోయే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. మంచినీటి పథకాలు కూడా పరిశుభ్రం చేయకపోవడంతో నీరు అపరిశుభ్రంగా వస్తుందని తక్షణమే అధికారులు పరిశీలించి, మంచాల గ్రామానికి సురక్షితమైన మంచినీరు అందించాలని, పారిశుద్ధ్యం మెరుగుపరిచి గ్రామంలో రోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మహానుభావుల విగ్రహాల ఆవిష్కరించడం అదృష్టం

### ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు



చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం ఇందిరా కాలనీలో డాక్టర్ బాబు జగజీవన్ రావ్ యువజన సేవా సంఘం, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు యలక మల్లి బాబు సారధ్యంలో బాబు జగ్జీవన్ రామ్ , బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను కండెల్లి వెంకట్రావు అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మహానుభావుల విగ్రహాలు ఆవిష్కరించడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ ఇది నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు.అంబేద్కర్ ప్రపంచ మేధావి అని డాక్టర్ బాబు జగజీవన్ రావ్ రాజకీయ మకుటము లేని మహారాజు అని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్లు దళితులకే కాకుండా అందరికీ రిజర్వేషన్ కోసం అంబేద్కర్ పాటుపడ్డారని, వారిద్దరు ఆశయాలు కనుగొనంగా మీ అందరూ పనిచేయాలన్నారు. అనంతరం ఇందిరా కాలనీ యువకులందరూ కలిసి, ఇందిరా కాలనీలో, కళ్యాణ మండపం నిర్మించాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం సమర్పించారు. కళ్యాణ మండపాన్ని పూర్తి చేయడం నా బాధ్యతన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రపంచ మేధావుల విగ్రహాలు పెట్టడం మంచి ఆలోచన వచ్చిందంటూ మల్లి బాబును ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గూనురు మల్లు నాయుడు, గునూరు పెదబాబు, చోడవరం సర్పంచ్ బండి నూకాలమ్మ, చోడవరం టౌన్ ప్రెసిడెంట్ దేవరపల్లి వెంకట అప్పారావు, ఎంపీటీసీ పొట్నూరు అరుణ, మాజీ వార్డు నెంబర్ ఎలక పార్వతి, విశ్రాంత ఉపాధ్యాయులు నడిపూరి దేవుడు మాస్టారు, రెల్లి హక్కులపోరాట సమితి నాయకులు ఎర్రంశెట్టి వరప్రసాద్, నల్లమిల్లి గనిరెడ్డి, ఎంపీటీసీ కొట్టాకు రూపా దేవి, అడ్వకేట్ గొర్ల కృష్ణవేణి, సకరు కోటేశ్వరరావు, కొల్లిచిన అప్పారావు, కట్టమూరు మంగరాజు, మూర్తా శ్రీనివాసరావు, గొట్టువాడ సామ్రాట్ కుమార్,ఎలక ప్రసాదు, చిన్న%శీ% రాజు, యాగ్గడ నూకరాజు, ఎలకా ఈశ్వరరావు, మరియు అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అన్ని విభాగాల నాయకులందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాకరపాడు శ్రీరా నమమి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు..

కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో ఈనెల 6 నుంచి శ్రీరామనవమి సందర్భంగా కాకరపాడు లో వారం రోజులు పాటు : రిగే తీర్థ మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాంతంలో ఎంతో ప్రాచుర్యం గల కాకరపాడు శ్రీరామనవమి ఉత్సవాలు సుమారు 80 సంవత్సరాలుగా జలుమూరి అప్పారావు కుటుంబీకులు నిర్వహిస్తున్నారు ఈ తీర్థ మహోత్సవాలకు మండల వారసులతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి భారీ స్థాయిలో ప్రజలు వచ్చి తిలకిస్తూ ఉంటారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొయ్యూరు,మంప పోలీసులు తనదైన శైలిలో చర్యలు తీసుకుంటున్నారు..



# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అరుకు నియోజకవర్గ పర్యటన..

### పర్యటన స్థలాన్ని పర్యవేక్షించిన జనసేన పార్టీ ఇంచార్జి గంగులయ్య



డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి: ఈనెల 7న అరకు నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సభా వేదికను జనసేన ఇన్చార్జ్ గంగులయ్య పరిశీలించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకువేలి నియోజకవర్గం, డుం బ్రిగూడ మండలం, పోతంగి పంచాయతీ, పెదపాడు గ్రామంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన పి.ఏం.జన్మత్ పథకం రోడ్డు శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని డా వంపూరు గంగులయ్య పిలుపునిచ్చారు. పెదపాడు గ్రామ ప్రజలు జనసేన అభిమానులు ముందుగా గిరిజన సంప్రదాయాలతో గంగులయ్య కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గంగులయ్య మీడియా తో మాట్లాడుతూ ఈ నెల 7న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అరకు నియోజకవర్గం లో కొన్ని గ్రామాల్లో సందర్శించనున్నారని.అందులో డుంబ్రిగూడ మండలం, పెదపాడు గ్రామంలో రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం అనంతరం, అదే మండలం లో సభ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆ సభ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, 7న జరుగు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి అధికారులు, జనసేన శ్రేణులు కార్యక్రమం విజయవంతం చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.అదే విధంగా జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి గిరిజన ప్రాంతం అంటే అపారమైన ప్రేమ అభిమానాలు ఉన్నాయని, గిరిజన ప్రాంతం, గిరిజన కళలు, గిరిజన సంప్రదాయాలు పైపవన్ కళ్యాణ్ కి ప్రత్యేకంగా ప్రేమ అభిమానాలు ఉండటంతో, ప్రతి రెండు నెలలకు ఒకసారి గిరిజన ప్రాంతనికి వస్తున్నారన్నారు.అది గిరిజన ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టంగా మేము భావిస్తున్నామని, అందుకే మా గిరిజన ప్రాంత ప్రజల తరుపున మా తరుపున పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటక్ట్ చెట్టి. చిరంజీవి, జిల్లా కార్యదర్శి ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి, డంబ్రిగూడ మండల అధ్యక్షులు సీదరీ దనేశ్వరరావు, హుకుంపేట మండల అధ్యక్షులు బలిజ కోటేశ్వరరావు పడాల్, డంబ్రిగూడ ప్రధాన కార్యదర్శి బిసాయి మల్లికార్జున్, రమణ మూర్తి, అరకు నియోజకవర్గం నాయకులు సమర్ది రఘునాథ్, అరమనైని చిన్న ఎక్స్ మధు సత్యానంద్, పాడేరు మండల నాయకులు మజ్జి.సంతోష్,డంబ్రిగూడ మండల జనసైనికులు పాంగి. పవన్,వంతల బలేశ్వరావు, జనసేన శ్రేణులుపాల్గొన్నారు.